ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

# బులెటిన్ నెం. XXXIV/19/2023

## రాష్ట్ర రైతాంగానికి

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 07.03.2023 (మంగళవారం) నుండి 11.03.2023 (శనివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 33 నుండి 38 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 15 నుండి 22 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 34 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 17 నుండి 23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

## వరి

- సల్ఫైడ్ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరగట్టి మళ్లీ నీరివ్వాలి.
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో అగ్గి తెగులు గమనించడమైనది. తెగులు గమనించినచో నివారణకు 0.6 గ్రా. ట్రైసైక్లాజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రొథైయోలీన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల వలన వరిలో ఆకునల్లి మరియు కంకినల్లి ఆశించే అవకాశం ఉన్నది. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు పిలక దశలో ఉన్న పైరుకు 1.6 మి.లీ. క్లోరోపైరిఫాస్ 50 EC లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ 75 SP మందును, పోటాకు దశలో ఉన్న పైరుకు 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 SP లేదా 0.3మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 SC లేదా 0.25 గ్రా. ఫ్లూబెండమైడ్ 20 WG లేదా 0.1 మి.లీ. ఫ్లూబెండమైడ్ 480 SC మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజోన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలి.

**వేరుశనగ**

- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.2 మి.లీ. ఫ్లుబెండమైడ్ లేదా 1 మి.లీ. నోవల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**రబీ ఆముదము**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆముదములో రసంపీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు పురుగు ఉధృతిని బట్టి 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 0.1 గ్రా. క్లోథయానిడిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆముదములో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 1 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## కూరగాయలు

- కూరగాయ పంటలలో రసంపీల్చే పురుగులు గమనించినట్లయితే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాటలో కాయతొలుచు పురుగు గమనించినట్లయితే, నివారణకు 1గ్రా. థయోడికార్బ్ 75% WP లేదా 1.5 మి.లీ. నోవాల్యురాన్ 10% EC లేదా 1 మి.లీ. ఇండాక్సాకార్బ్ 14.5% SC లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ 18.5% EC లీటరు నీటిలో కలిపి మార్చి మార్చి మందులను పిచికారి చేయాలి.
- మిరపలో తామర పురుగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సిం లేదా 1 గ్రా. డైఫెన్థయురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో కాయకుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మామిడి

- పూతదశలో ఉన్న మామిడి తోటలో చీడపీడలు మరియు తెగుళ్ళ నివారణకు పురుగు మందులను ఉదయం 11 గంటల తరువాత మాత్రమే పిచికారి చేయాలి, అందువలన పరాగ సంపర్కమునకు ఇబ్బంది కలుగకుండా కాయలు ఏర్పడును.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 2 మి.లీ డైమిథోయేట్ లేదా 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో టెంకపురుగు పిందె దశ నుండి కాయ పెరిగే దశ వరకు ఆశించే అవకాశం ఉన్నది. నివారణకు, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ మరియు 0.4 మి.లీ. ప్లానోఫిక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత చల్లని రాత్రులు మరియు వేడి పగటి వాతావరణలో మామిడిలో బూడిద తెగులు ఆశించడం కలదు.  నివారణకు 1 మి.లీ. డైనోక్యాప్ మరియు 0.4 మి.లీ. ప్లానోఫిక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో పక్షికన్ను తెగులు ఆశించుటకు అనుకూలం. గమనించినట్లయితే నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ మరియు 0.4 మి.లీ. ప్లానోఫిక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మందుల పిచికారికి పవర్ స్ప్రేయర్ వాడినట్లయితే మందుల మోతాదు రెట్టింపు చేసి నీటి పరిమాణమును సగానికి తగ్గించి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231